ఇరుకు సందులో చిన్న యింటి ముందు కారు ఆగింది. డ్రయివర్ వచ్చి బేక్ డోర్ తలుపు తెరిచి వినయంగా పట్టుకొన్నాడు. వీధిలో ఇరుగు పొరుగు వారు బిలబిలమంటూ కారు దగ్గర కొచ్చారు.

సీతమ్మను ఒక చేత్తో పొదివి పట్టుకొని కారు దిగేడు రామన్న. పక్కింటి ముత్తయిదువు వారికి హారతి ఇచ్చింది. 'ఇవాళ అందరి కళ్లూ మీ మీదే' అంటూ వొక వృద్ధురాలు వారిద్దరికీ దిష్టి తీసింది.

# దేశ భక్తులు

"అనలే అలసి పోయారు. మీరుండండి మామయ్యగారూ. అత్తయ్య గారిని మేము లోపలికి తీసుకెళ్తాంగా?" నలుగురైదుగురు ఆడవాళ్లు సీతమ్మను మెల్లగా లోపలికి తీసుకెళ్లారు.


చేతికర్ర సాయంతో నాలుగడుగులు ముందుకు నడిచి అలుపు వచ్చినట్టయి ఆగిపోయాడు రామన్న. సాయంగా రాబోయారు నలుగురు. వారిని వారించి చేతికర్ర ఊతంతో మెల్లగా లోపలికి వచ్చి పడ్డాడు.

డ్రయివర్ రెండు బుట్టల్ని తీసుకొచ్చి లోపల పెట్టి వెళ్లిపోయాడు. 'ఒక బుట్ట నిండా పూలమాలలు, మరో బుట్ట నిండా పండ్లు.. పేకెట్లు...

'అబ్బో! ఎన్ని పూలదండలో! సన్మానమంటే ఏదో అనుకొన్నాను కానీ అత్తయ్యా చాలా గొప్పగా చేసేరమ్మా'

'చిన్నగా అంటావేమే! చూడ్డానికి రెండు కళ్లు చాలలేదనుకో'

'స్టేజి మీద మిమ్మల్నిద్దరినీ ఆ సింహాసనం కుర్చీల మీద చూస్తుంటే పార్వతీ పరమేశ్వరులు గుర్తుకొచ్చారనుకో అత్తమ్మా'.



కప్పగంతుల మల్లికార్జునరావు

తలకొక తీరిగా పొగుడ్తుంటే పొంగిపోయింది సీతమ్మ.

ఆడవాళ్లకు తలావొక దండ, పండ్లు పందారం చేసి పంపింది సీతమ్మ.

పూలు పండ్లూ అన్నీ అయిపోయాయి.

గజమాల, నాలుగు పండ్లు మాత్రం మిగిలిపోయాయి.

'ఆ పండ్లు తిని, గజమాల వేసుకొని పడుకోవాలి యిద్దరూ' ఎవరో కొంటె పిల్ల వెళ్తూ వెళ్తూ అనిపోయింది.

అందరూ వెళ్లిపోగానే రామన్న సీతమ్మ వైపు చూచాడు. సీతమ్మ రామన్న వైపు చూచింది.

లైట్లు ఆర్పేసి యిద్దరూ పడుకొన్నారు. కానీ నిద్ర పడ్తేనా?

"సీతా నిద్ర పట్టటంలేదు కదూ?'

'ఊహు. మనసెంతో ఆనందంగా వుందండీ'.

'వెంకట్రామయ్యగారు సన్మానం చాలా ఘనంగా చేసేరు. నువ్వు పట్టుబట్టకపోతే నేను సన్మానానికి అంగీకరించేవాడిని కాను సుమా!'

'నేను మాత్రం? మీరు గట్టిగా పట్టుబట్టబట్టిగాని లేకపోతే నేను ఆ సన్మానానికి మీతో వచ్చేదాన్ననుకొన్నారా?'

మళ్లీ మాటలు కరువు అయ్యాయి యిద్దరికీ-

రామన్న పుట్టింది అతిపేద కుటుంబంలో.

అప్పట్లో ఆ ఊళ్లో పనిచేసిన వొక పంతులుగారు అతడిలోని ప్రతిభను గుర్తించి స్కూల్లో చేర్పుకోవాలనుకొన్నాడు.

'పది మందికి చెప్పులు కుట్టుకుంటూ బతికేవోళ్లం; ఆడికి చదువు లెందుకండయ్యా'.

'నువ్వు చెప్పులు కుట్టుకొనే వంశం వాడివి కావచ్చు. కానీ నీ కొడుకు కూడా మీ పెద్దల్లాగ చెప్పులు కుట్టుకొంటూ బతకాలనేం లేదుగదా? మీ వాడు చాలా గొప్పవాడు కావచ్చు. వచ్చే తరానికి మార్గదర్శకుడు కావచ్చు' అంటూ పలు విధాల బోధించి రామన్న తండ్రిని అంగీకరింప చేసేడా పంతులు.

రామన్న చదువులో పైకొచ్చాడు.

అప్పుడతడిని జాతీయోద్యమం ఆకర్షించింది. గాంధీగారికి ఏకలవ్య శిష్యుడయ్యాడు. చదువు మానేసి ఉద్యమంలోకి దూకేడు.

దేశానికి స్వాతంత్రం వచ్చింది. కానీ రామన్నను ఆ తర్వాత గుర్తించిన వారే లేకపోయారు.

స్వాతంత్ర్యం వచ్చిన కొత్తల్లో ఒకసారి సందర్భం కల్సివచ్చి ఆ ఊళ్లో వొక వార్డుకు కౌన్సిలర్ అయ్యాడు.

నిష్కళంక దేశభక్తుడిగానే కాకుండా కౌన్సిలర్‌గా కూడా మంచిపేరు సంపాదించాడు. అయితే ఆయన తనకంటూ వొక్క పైసా సంపాదించలేదు. అందుకాయన ఎన్నడూ విచారించలేదు.

బిడ్డలిద్దరూ చదువుకొని స్వశక్తితో పైకొచ్చారు. ఎవరి సంసారాలు వాళ్లవి. యిద్దరికీ తల్లిదండ్రులంటే గౌరవం, భక్తి, ప్రేమలూ వున్నాయి. తమ వద్దకు రమ్మని ఆహ్వానించారు.

కానీ రామన్న జీవన విధానం వేరు. ఆయనకు అతిసామాన్యంగా నిరాడంబరంగా జీవించటం అంటే యిష్టం. సీతమ్మ భర్తకు తగ్గ భార్య.

యిప్పుడీ రామన్నకు ఎనభై ఆరేళ్లు. సీతమ్మకు డెబ్బై ఎనిమిదేళ్లు.

సీతమ్మ మూలుగు విన్పించి రామన్న ఆలోచన చెదిరింది. మంచం మీది నుంచి చటుక్కున లేచి ఆమె వద్ద కెళ్లాడు. 'ఏమయింది మాత్ర యివ్వనా? గుండె నొప్పి ఎక్కువగా వుందా? అని అడిగాడు ఆత్రంగా రామన్న. 'ఊ.. మాత్ర వేసేనుకొన్నాను

లెండి'.

'అయ్యో, ఏదో ఆలోచనలో పడిపోయాను. గట్టిగా పిలవకపోయావా?' ఆమె వద్ద కూర్చొని గుండె నిమురుతూ అన్నాడు.

'ఫర్వాలేదు లెండి. యిప్పుడే కాస్త నెమ్మదించింది-'

'ఏమండీ.. మిమ్మల్ని వొక కోరిక కోరనా?'

'కోరికా! నీకు? చిత్రంగా వుందే సీత? యిన్నేళ్ల జీవితంలో నీ కోసం వొక్క కోరికైనా కోరని దానివి.. ఏం కోరతావో కోరు... నీ కోరిక తీరుస్తాను ఏదైనా సరే తప్పక తీరుస్తాను అడుగు'

'ఆ గజమాల.. అక్కడలా... వృధాగా పడివుండటం నాకిష్టం లేదండీ. వాళ్లు వెళ్తూ వెళ్తూ ఏమన్నారో విన్నారు కదా?' సిగ్గు పడ్తూనే అందామె.

ఆయనకు అర్థమయింది - ఆమె కోరిక!

గజమాల తీసుకొని లైట్లు ఆర్పబోయాడు.

'వద్దు యీ రాత్రంత అలా లైట్లు వెలగనీయండి'

వారిద్దరి మధ్య అనుబంధాన్ని గజమాల మరింత దగ్గర చేసింది.

మాలలోని రకరకాల పూల పరిమళాల మాధుర్యం అనుభవిస్తూ తన్మయత్వంలో వుండిపోయారిద్దరు.

రామన్న సంపాదించుకొన్న మంచిపేరును స్థానిక రాజకీయవేత్తలు ఎన్ని విధాలుగా వుపయోగించుకోవాలో అన్ని విధాలుగా వుపయోగించుకొన్నారు.

ఎందరో యువకులకు ఆయన నిచ్చెన మెట్టుగా ఉపయోగపడ్డాడు. నిచ్చెన నెక్కి పైకిపోయారు. మెట్టును మర్చిపోయారు.

వయసు పైనబడి తిరిగే శక్తి క్షీణించడంతో ఆయన్ని పూర్తిగా ఉపేక్షించారు.

అలాంటి స్థితిలో ఆయన గొప్పతనాన్ని గుర్తించాడు వెంకటరామయ్య.

పట్టణంలోని విశిష్ట వ్యక్తిగా ఆయనకి సన్మానాన్ని తలపెట్టాడు.

'ఏమండీ మీ పక్క జేబులోని ఏదో వస్తువు నాకు గుచ్చుకొంటున్నట్లుంది. ఏమిటది?

ఒక్కసారి ఉలిక్కిపడినట్లయి లేచి కూర్చున్నాడు రామన్న.

సన్మానంలో భాగంగా వెంకట్రామయ్య యిచ్చిన వొక కవరు అది. అప్పుడే ఆ హడావుడిలో జేబులో పెట్టుకొన్నాడు.

ఏమున్నదో ఆ కవరులో?

జేబులో నుంచి కవరు తీసి చించేడు.

వంద రూపాయల నోట్లు!

అయిదు వేల నూట పదహారు రూపాయల ధనం!

ఆ ధనాన్ని చూచి భార్యా భర్తలిద్దరూ ఒకరి మొహాల్ని ఒకరు చూసుకొంటూ వుండిపోయారు.

... ... ... ...

వెంకటరామయ్యకు రాత్రి హాయిగా నిద్ర పట్టింది. మెలకువ రాగానే మనసంతా ప్రశాంతంగా, తృప్తిగా వుంది.

కాస్సేపు వ్యాయామం చేసి కాలకృత్యాలు తీర్చుకొన్నాడు.

అప్పుడతనికి కోర్టులు... జడ్జీలు... క్లయింటులు... ఫైల్స్... గుర్తుకొచ్చాయి. హడావుడిగా డ్రస్ చేసుకొని ఆఫీసులోకి వచ్చి సింహాసనంపై కూర్చుని కేస్ డైరీని తెరవబోతున్నాడు.

ఫోను మోగింది. గోడ గడియారం అప్పుడే సరిగ్గా ఆరు గంటల్ని కొట్టింది.

యమ్మెల్యే సూర్యారావు-

'వెంకట్రామయ్యగారూ కంగ్రాచ్యులేషన్స్. రాత్రి ఫంక్షన్ గ్రాండ్‌గా జరిగిందని విన్నాను. రామన్నగారి లాంటి దేశభక్తుడికి సన్మానం చేయటం చాలా గొప్ప విషయం. ఫంక్షన్‌కి వచ్చి, వారిపట్ల నాకున్న భక్తిని ఉడతలా తెలుపుకొందామనుకొన్నాను. కానీ మా ప్రజాసేవకుల జీవితాలు మీకు తెల్సుగదా? పేరుకు సాయం చేయటానికి వెళ్లి రాత్రి పన్నెండు గంటల కొచ్చాను. నిద్రించేసరికి రెండయింది. మళ్లీ యిదుగో... యిప్పుడూ నా కాళ్లు చెప్పుల్లోనే వున్నాయి.

ఫోన్ పెట్టేస్తూ నవ్వుకొన్నాడు. రాజకీయాలంటే అబద్ధాల మయం అని అతనికి తెల్సు. కానీ చిన్న పిల్లల్లాగా మరీ యింత తెలివి తక్కువగా...

'ట్రింగ్... ట్రింగ్...'

ఊళ్లో ప్రముఖుడు.. మేధావి...

'వెంకట్రామయ్యగారూ, వచ్చే సంవత్సరం సెంచరీ కొట్టేస్తారా? గత సంవత్సరం నలభై పతకాలిచ్చారు. యీ ఏడు యాభై రెండుకు పెంచేరు. అయినా మీకు యిన్నన్ని ఆలోచనలు ఎక్కడ నుంచి వస్తున్నాయండీ బాబూ...'

వెంకట్రామయ్య ఎన్నడూ వేసుకోని ప్రశ్న. సమాధానం ఏం చెప్పగలడు?

అధికారంలోకి రాగానే చాలామంది యువతీయువకులు ముసలి వాళ్లుగా మారుతున్నట్లనిపించింది.

ప్రతివారూ 'మాతజుల్లో' అంటూ మొదలు పెట్టి తమని తాము పొగుడుకొనేవారు. 'యీ రోజుల్లోకి వచ్చి యువత చెడిపోతున్న' దంటూ కన్నీరు కార్చేవారు.

ఆ వయోవృద్ధుల, మానసిక వృద్ధుల ఉపన్యాసాలు విని విని అతనో నిర్ణయానికి వచ్చాడు.

ఫలితంగా వొక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేడు.

వివిధ రంగాలలో ప్రతిభావంతులైన యువతుల్ని యువతల్ని వెతికి పట్టుకొని వారికి మెడల్స్ యిచ్చి సత్కరించాడు.

యువతీ యువకులకు ప్రేరణ కలిగేలా వూళ్లోని వొక ప్రముఖ వ్యక్తిని సన్మానించాలి.

కానీ ఆ వ్యక్తి ఎవరు?

వొక్కక్కరు వొక్కక్క వ్యక్తిని సూచించారు.

కానీ చివరికి వెంకట్రామయ్య ఎవరి దృష్టిలోనూ పడని రామన్నను విశిష్ట వ్యక్తిగా ఎంపిక చేసేడు.

చాటుగా కొందరు, బహిరంగంగా కొందరు అతని సెలెక్షన్‌ని విమర్శించారు.

"థాంక్యూ మూర్తీజీ! తెల్లవారేసరికి ఫోటోలిస్తామన్నారు. మాట నిలబెట్టుకొన్నారు. ఇదిగో మీ డబ్బు".

ఫోటోగ్రాఫర్ మూర్తి డబ్బు తీసుకొని వెళ్లిపోయాడు.

ఫోటోలన్నీ బాగా వచ్చాయి.

కానీ అందులోని వో ఫోటో -

వేద పాండిత్యంలో ప్రతిభా విశేషాలున్న యువకుడికి యీసారి గోల్డ్‌మెడల్ యిచ్చారు. ఆ గోల్డ్‌మెడల్ దాత వొక బ్రాందీ కంపెనీ యజమాని.

మెడల్‌ని అందుకొన్న యువకుడు వేదమూర్తి

పదిహేనేళ్ల యువకుడు వేదమూర్తి

ఆ మెడల్‌ని వేదమూర్తికి రామన్న అందజేస్తున్న దృశ్యం అది

మెడల్ అందచేసే ముందు వేదమూర్తిని వొక 'పనస' చదవమని కోరేడు రామన్న.

వేదమూర్తి పదిహేను నిముషాల పాటు వేదాన్ని స్వరబద్ధంగా గానం చేసేడు. సభలో ప్రతివొక్కరూ ఆ కొద్ది నిముషాలు తమని తాము మర్చిపోయారు. ఏదో మైకంలో పడిపోయారు.

"వేదశాస్త్ర పండితుడైన యువకుడికి బహుమతి యిద్దామన్న ఆలోచన రావటమే చాలా గొప్ప విషయం. మెడల్‌ని దానం చేసింది బ్రాందీ షాపు యజమాని. బ్రాందీ తాగితే శరీరాన్ని మత్తు ఆవహిస్తుంది. వేదాన్ని చదివినా విన్నా మనసుకు అంతకు మించిన మధురమైన మత్తు వస్తుంది. అయితే మొదటి మత్తు శరీరానికి కీడే కలుగచేస్తుంది. రెండో మత్తు శరీరానికి బుద్ధికి కూడా ఊహించలేనంత మేలు కలుగచేస్తుంది".

రామన్న విశ్లేషణ అందరికీ నచ్చింది.

'పెద్దలు రామన్నగారు రెండు మత్తుల్ని గురించి చెప్పేరు. కానీ మాతృ దేశభక్తి నిస్వార్థ సేవల్లో కూడా మధురాతి మధురమైన మత్తు వుంది. ఆ మత్తు మనిషిని ఉన్నతుడిని చేస్తుంది. దేశానికి మేలు చేకూరుస్తుంది. అలాంటి మత్తుతో ఎంతోకాలం మహదానందాన్ని

రామన్న సంపాదించుకొన్న మంచి పేరును స్థానిక రాజకీయ వేత్తలు ఎన్ని విధాలుగా ఉపయోగించుకోవాలో అన్ని విధాలుగా ఉపయోగించుకొన్నారు. ఎందరో యువకులకు ఆయన నిచ్చెన మెట్టుగా ఉపయోగపడ్డాడు. నిచ్చెన నెక్కి పైకి పోయారు. మెట్టును మరచిపోయారు.

అనుభవించిన రామన్న గారి వంటి పెద్దల నుంచి యీ మెడల్‌ని స్వీకరించటం నిజంగా నా అదృష్టం.

వేదమూర్తి మెడల్‌ని స్వీకరించాక చెప్పేడు.

సన్మానం జరిగిన రామన్న వేదాలలో విశిష్టతను గురించి, దేశభక్తిని గురించే మాట్లాడారు.

'వేదమంటే జ్ఞానము. మాతృ దేశభక్తికి ప్రజలంతా ఎలాగైతే అర్హులో, వేదాలు నేర్చుకోటానికి కూడా భారతీయులందరూ అర్హులు. అలా అని చెప్పి చిన్నతనంలో నాకు వొక పండితుడు వేదాన్ని నేర్పేడు. నన్ను యిన్నాళ్లు నడిపించిన శక్తి వేదజ్ఞానమే. వేదాలలో సంగీతం వుంది. సమాజధర్మాలున్నాయి. విజ్ఞాన శాస్త్రమంతా వుంది. మన దేశం ముందుకు పోవాలంటే యువకులంతా వేదాలని నేర్చుకోవాల్సి వుంది' అంటూ రామన్న వేదాన్ని చదివేడు. అర్థాన్ని వివరించాడు.

'జన్మ కన్నా సంస్కారం గొప్పది. మనిషిని ఉన్నతుడిని చేసేది సంస్కారమే. అలాంటి ఉన్నతుడు రామన్న. ఆయనను సన్మానం చేసినందుకు మిమ్మల్ని అభినందించాలి' సభానంతరం ప్రేక్షకులు వెలిబుచ్చిన ఏకాభిప్రాయం యిది.

ఆ రోజు హియరింగుకు వున్న కేసుల వివరాలని గుమాస్తా చెప్తుంటే వింటూ ఫైళ్లు చూస్తున్నాడు వెంకట్రామయ్య.

... ... ... ...

కానీ...

కాలింగ్ బెల్, సంగీతధ్వనులతో పిలిచింది.

రిక్షా దిగి చేతికర్ర సాయంతో మెల్లగా అడుగులు వేస్తూ లోపలికొచ్చాడు రామన్న.

నివ్వెరపోయాడు వెంకట్రామయ్య. గాబరా పడ్డాడు.

'ప్లీడరు గారూ పొద్దున్నే వచ్చి మీ పనిని చెడగొడ్తున్నందుకు మీరు నన్ను క్షమించాలి. కానీ నా కోసం మీ సమయాన్ని కొంత వెచ్చించక తప్పదు'

'అయ్యో ఎంత మాట! ముందు కాస్త అలసట తీర్చుకోండి. కబురుపెడ్తే నేనే రాకపోయానా? పెద్దవారు - శ్రమ తీసుకున్నారు'.

కాస్త అలుపు తీర్చుకొన్నాక రామన్న మొదలు పెట్టాడు.

'ఎనభై ఏళ్ల నా జీవితంలో నాకు ఏవో చిన్న చిన్న సన్మానాలు, సత్కారాలు చాలా జరిగాయి. కానీ రాత్రి మీరు మా దంపతులకు జరిపిన సన్మానం లాంటిది మేము ఎన్నడూ ఊహించనైనా వూహించలేదు. అంత గొప్పగా చేశారు. మా జీవితాలకి నిన్నటి రాత్రి గొప్ప రాత్రి అనుకొని నేను నా భార్య సంతోషించాము. కానీ నిన్న రాత్రే మీరు మాకు వొక పెద్ద పరీక్షను పెట్టారు. సమస్యను కల్పించారు. నిజం చెప్పొద్దు. రాత్రంతా మా యిద్దరికీ నిద్ర పట్టలేదు'

ఆశ్చర్యపోయాడు వెంకట్రామయ్య.

'ఏమిటా సమస్య?

రామన్న జేబులో నుంచి వొక కవరు తీసి బల్లపైన పెట్టాడు.

'సన్మానం చేసి వూరుకోకుండా మీరు యీ కవరును నా చేతిలో పెట్టారు. ఆ ఆనందంలో అప్పుడు ఆ కవరులో ఏముందో నేను చూసుకోలేదు. జేబులో పెట్టుకొని మర్చిపోయాను. పడుకొన్నాక యీ కవరు వెలుగులోకి వచ్చింది. చూస్తే యిందులో డబ్బుంది. యీ డబ్బును ఏంచేయాలో తోచక రాత్రంతా మేమిద్దరం మా తలలు పగలుగొట్టుకొన్నాం'.

'ఎంత డబ్బుందీ? లక్షలా, కోట్లా? ఏదో మా శక్తి కొద్దీ...

'డబ్బు ఎంత అన్నది సమస్య కాదండీ.. ఎంతైనా అది నేను కష్టపడి ఆర్జించినది కాదు. మీరు యిచ్చింది. అవసరం వుంటే దానాన్ని అడిగిపొందాలి. కానీ నాకు డబ్బుతో ఏం అవసరం వుంది. మా యిరువురి జీవితాలు గడిచిపోవటానికి తగిన ఏర్పాట్లు చేసుకొని వున్నాం. అందుచేతనే యీ డబ్బు మాకు సమస్య అయింది.

ఎంతో డబ్బు వున్నవారికి కూడా యింకా ఎక్కువ డబ్బు లేకపోవటం సమస్య.

మరి యీయన ..... ఆ వ్యక్తిని అంచనా వేయలేకపోయాడు.

'వెంకట్రామయ్యగారూ, మన భారతీయ ధర్మం ఏమంటే - డబ్బును అవసరం మేరకే సంపాదించాలి. అప్పుడే ధనం మన మిత్రుడిగా వుంటుంది. అవసరానికి మించి సంపాదిస్తే, బాంకు దాచిపెడ్తే - ఆ ధనం మనకి శత్రువుగా మారుతుంది. అనే సమస్యల్ని తెచిపెడ్తుంది. మానసిక శాంతి లేకుండా చేస్తుంది'

నేను స్వాతంత్ర్యోద్యమంలో నడుం లోతుగా మునిగి ఉన్నప్పుడు దేశం అవసరం కోసం నా భార్య తన పుస్తెలు తీసి ఇచ్చింది. అప్పటి నుంచి ఆమె మెళ్ళో వసుపు కొమ్ము ఉంది. మీరిచ్చిన డబ్బుతో పుస్తెలు చేయించుకోమన్నాను. అప్పుడామె ఏమన్నదో తెల్సా?

నిజమే. కానీ కాలం మారుతోంది కదా?

అవసరాలు చెప్పి వస్తాయా? అవసరం వచ్చినప్పుడు ధన కావాలంటే వస్తుందా?

అప్పటికే నాకో ఆలోచన వచ్చింది. నేను స్వాతంత్ర్యోద్యమం నడుం లోతుగా మునిగి వున్నప్పుడు దేశ అవసరం కోసం నా భా తన పుస్తెలు తీసి యిచ్చింది. అప్పటి నుంచి ఆమె మెళ్లో పసు కొమ్ము వుంది. మీరిచ్చిన డబ్బుతో పుస్తెలు చేయించుకోమన్నాన అప్పుడామె ఏమన్నదో తెల్సా?

'ఏమంది?'

'వద్దయ్యా, బంగారంతో పుస్తెల్లేకపోతే పసుపుతాడు విలు తక్కువయిపోయిందా? నా మాంగల్యం విలువ తక్కువయి యిందా? అయినా మన పిచ్చి కానీ కొమ్ము విలువ బంగారా కెక్కడిదండీ? వద్దయ్యా. బంగారంపైన వ్యామోహం మనకొద్ద లేనిపోని కష్టాలని మనం కొని తెచ్చుకోవద్దు.

యిలాగే ప్రశాంతంగా వుందాం. ఆ డబ్బును మరో మంచి పని ఉపయోగించమని ప్లీడరు గారికే యిచ్చేసిరా. ఆయనే అందుకు సమర్థులు' అంది.

'నేనిప్పుడు అందుకే వచ్చాను. యిదిగో డబ్బు-'

'కానీ యీ డబ్బుతో నేను మాత్రం ఏం చెయ్యను? ఏ మంచిపనికి ఉపయోగించాలో అదన్నా చెప్పండి'

'మేం కూడా ఆ విషయాన్ని ఆలోచించాము. మీరు అడిగా కనుక మా సూచనగా యిప్పుడే చెప్తున్నాను.... మీరు వేదాల నుంచ సంగీతాది అనేక విద్యల్లో ప్రావీణ్యత వున్న యువతీ యువకులక బంగారు మెడల్స్ యిస్తున్నారు. బంగారం ధర రోజురోజుకీ చుక్క నంటుతున్న యీ రోజుల్లో నికార్సైన బంగారు పతకాలని యివ్వట అంటే మాటలేంకాదు. మీరు ఏఏ అంశాలకు బంగారు పతకా యిస్తున్నారో ఆ అంశాలన్నింటినీ మే మిద్దరం కల్సి రాత్రంత జాగ్రత్తగా పరిశీలించాం. అందులో వొక ముఖ్య అంశాన్ని మీరు మర్చిపోయారు. అన్ని విద్యలకు, అన్ని సేవలకు మూలమైన అంశ అది. యాభై మూడో పతకంగా ఆ అంశానికి కూడా వొక మెడల్ యివ్వండి-

'యింతకీ ఆ అంశం ఏమిటి?'

'నిజమైన దేశభక్తుడయిన యువకుడికో, యువతికో వో బంగార పతకం యివ్వటం బాగుండదంటారా? యీ డబ్బును యీవద్దే భక్తుల్ని తయారుచేయటానికి ఉపయోగించండి'.

రామన్న డబ్బు కవరు బల్లపైనే వుంచి మెల్లగా చేతికర్ర సాయం నడుచుకొంటూ వెళ్లి రిక్షా ఎక్కాడు.

యువకుల కోసం యాభై రెండు పతకాలను ఏర్పాటు చేసిన తన యీ అంశాన్ని ఎందుకు ఆలోచించలేదు?

ప్రతిసారి అంశాన్ని ముందుగా అనుకొని ఆ తర్వాత దాత కోస అన్వేషించేవాడు తాను.

కానీ యీసారి దాత ముందుగా లభ్యమయ్యాడు.

దేశభక్తి... మాతృ దేశభక్తి..

పతకాన్ని స్వీకరించటానికి యీ లక్షణాలున్న యువతీ యువక లు దొరుకుతారా?

ఆలోచన మాత్రంగానే వెంకట్రామయ్యకు భయం వేసింది.

దేశంలో యిప్పుడు కొరవడిన అంశమే దేశభక్తి. అందుకే తన అంశం యిన్నాళ్లుగా స్ఫురణకు రాలేదు. దేశభక్తులున్న దేశంల దేశ భక్తుల్ని పట్టుకోటం ఎంత కష్టం?

అయితే అన్వేషించాలి. ఎంత కష్టమైనా సరే-

ఎందుకంటే-

రాళ్లల్లోనే రత్నాలు కూడా దాగివుంటాయి కదా మరి!

●